ప్రజాశక్తి
శుక్రవారం 3 నవంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అంతులేని నిర్లక్ష్యం

- ◆విశాఖ, అనకాపల్లి వాసుల కష్టాలు పట్టని పాలకులు
- ◆పరిష్కారంకాని పంచగ్రామాల భూసమస్య
- ◆స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై వైసిపి, టిడిపి, జనసేనల మౌనం
- ◆సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూతేసిన సర్కారు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి

విశాఖ, అనకాపల్లి జిల్లాలపై పాలకులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. కేంద్రం విభజన హామీల్లోని ఏ ఒక్కదాన్నీ నెరవేర్చకున్నా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనలు ప్రశ్నించడం లేదు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి సర్కారు ప్రైవేటుపరం చేస్తున్నా నోరెత్తకపోవడం శోచనీయం.

2019 ఎన్నికలు, అంతకు ముందు వైఎస్ జగన్ విశాఖలో తలపెట్టిన పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టాక పూర్తిగా విస్మరించారు. విశాఖపట్నంను రాష్ట్ర పరిపాలనా రాజధాని చేస్తామని చెప్పి రుషికొండపై తన క్యాంప్ ఆఫీసు పనులను చకచకా చేయించుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విశాఖపై మాటల 'వంతెన'లు మాత్రమే మిగిల్చారు. గతంలో విశాఖ ఉక్కుకు ప్రత్యేక గనుల కేటాయింపుపై హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ముడిసరుకు సమస్య లేకుండా కేంద్రంతోనూ, పొరుగు రాష్ట్రాలతోనూ మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. అవి ఉత్తిమాటలుగానే మిగిలాయి. మాంగనీసు గనుల లీజు వ్యవహారంలోనూ రాష్ట్ర ప్రభుత్వం డ్రామాయే ఆడింది. ఉక్కుపై

మిగతా 2లో..

నేడు, రేపు సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఇలా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజెబుతూ శ్రీకాకుళం జిల్లా మందస నుంచి ఈ నెల 2న ప్రారంభమైన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం 5 గంటలకు విశాఖ జిల్లా పెందుర్తిలోకి ప్రవేశిస్తుంది. ఆ రోజు యాత్రా బృందం గోపాలపట్నంలో బస చేస్తుంది. 4న ఎన్‌ఎడి కొత్తరోడ్డు, కంచరపాలెం, పూర్ణామార్కెట్, జగదాంబ, శ్రీహరిపురం, గాజువాక, స్టీల్‌ప్లాంట్ ఆర్చి (కూర్మన్నపాలెం), ఉక్కునగరంలో యాత్ర సాగుతుంది. ఆయా చోట్ల బహిరంగ సభలు జరుగుతాయి. 5న అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో ఉదయం 8 గంటలకు ప్రవేశించే బస్సు యాత్ర, ఉదయం 9 గంటలకు పరవాడ, 10 గంటలకు అచ్యుతాపురం, మధ్యాహ్నం 12 గంటలకు అనకాపల్లి, మూడు గంటలకు అడ్డురోడ్డుకు చేరుకుంటుంది. ఈ కేంద్రాల్లో జరగనున్న సభల్లో నాయకులు ప్రసంగించనున్నారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లా కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథం పిలుపునిచ్చారు.

ఐసిఐడి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్‌నాథ్ తదితరులు

ఘనంగా ఐసిఐడి కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం

నీటిపారుదల విధానంపై చర్చ
ప్రతి నీటి బొట్టూ కీలకం : సిఎం జగన్మోహన్ రెడ్డి
సమగ్ర విధానంతో ముందుకెళ్తాం : కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : జల సంరక్షణపై 25వ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ కాంగ్రెస్ (ఐసిఐడి) సమావేశాలు విశాఖ బీచ్ రోడ్డులోని రాడిషన్ బ్లూ హోటల్‌లో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజులుపాటు జరిగే వీటిలో పలు దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. తొలి రోజు సదస్సును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో కలిసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటి కొరతతో కరువు పరిస్థితులు చవిచూస్తోందని, దీన్ని అధిగమించేలా సరైన నీటి పారుదల నిర్వహణ విధానం ఎంతైనా అవసరముందని చెప్పారు. ఎపిలో 40 ప్రధాన మధ్యతరహా, చిన్న నదులున్నాయని, వ్యవసాయం, నీటిపారుదల రంగాల్లో శతాబ్దాలుగా రాష్ట్రం గొప్ప వారసత్వాన్ని కలిగి ఉందని తెలియజేశారు. నేటి పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టూ కీలకంగా మారిందన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశం ఇరిగేషన్‌లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నీటి రంగంలో సమగ్ర విధానంతో కేంద్రం ఉందన్నారు. ఈ కాంగ్రెస్‌లో ఐసిఐడి అధ్యక్షులు డాక్టర్ రగాబ్, ఉపాధ్యక్షులు కుష్వేందర్ ఓహ్రా, పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

ఎంవిపి కాలనీ : రాష్ట్ర

మిగతా 2లో..

మద్యంపై జగన్ రూ.లక్ష కోట్లు దోచేశారు : అనిత

▶ వార్త 2లో..

రాష్ట్ర పరిధిలోనే పోలవరం పునరావాసం

▶ వార్త 8లో..

వేతన సవరణ చేయాలి : బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు

▶ వార్త 2లో..

కుసర్లపూడిలో తాగునీటి ఎద్దడి

▶ వార్త 8లో..

కె.కోటపాడు మండలం ఆనందపురంలో సిపిఎం నాయకులను అరెస్టుచేసి తీసుకెళ్తున్న పోలీసులు

మంత్రుల బస్సు యాత్ర నేపథ్యంలో..

సిపిఎం, రైతు నేతల అరెస్టు

వార్త 5లో....

'బిఆర్‌టిఎస్' సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సింహాచలం-అడవివరం బిఆర్‌టిఎస్ రోడ్డు భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున చెప్పారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మతో కలిసి సింహాచలం-అడవివరం భూ నిర్వాసిత సమస్యపై విఎంఆర్‌డిఎ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ భూ నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం, టిడిఆర్‌లు అందించడంలో సత్వర న్యాయం చేస్తామని తెలిపారు.

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఆర్‌టిఎస్ రోడ్డు నిర్మాణానికి స్వచ్ఛందంగా స్థలాలు ఇచ్చిన వారిలో 60 శాతం పైబడి ఇళ్లు, ఇంటి స్థలం కోల్పోయిన వారికి ప్రభుత్వం తరుపున ప్రత్యామ్నాయ మార్గంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి అందివ్వనున్నట్లు తెలిపారు. స్థలం ఇచ్చిన వారికి త్వరలో టిడిఆర్‌లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ సిబ్బంది, బిఆర్‌టిఎస్ బాధితులు పాల్గొన్నారు.

వైసిపి సింగిల్ డిజిట్ దాటితే గొప్పే

టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వైసిపి సింగిల్ డిజిట్ దాటితే గొప్పేనని మాజీమంత్రి, ఉత్తర ఎమ్మెల్యే నియోజకవర్గ గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు రాజమండ్రి నుంచి విజయవాడ చేరుకోవడానికి 14 గంటల సమయం పట్టిందన్నారు. అర్ధరాత్రి సమయంలో ప్రజలు చంద్రబాబు కోసం బారులుతీరారన్నారు. హైదరాబాద్‌లో కూడా అదే ఆదరణ అన్నారు. నిజమైన నాయకుడికి ఘనమైన స్వాగతం లభించిందన్నారు. దీనిని వైసిపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. జైలు నుంచి వచ్చిన చంద్రబాబు గురించి సజ్జల హీనంగా మాట్లాడటం దారుణమన్నారు. జైలులోనే చంద్రబాబు చస్తారని వైసిపి ఎంపీ మాట్లాడారని, దీన్ని బట్టి వైసిపి నేతల పరిస్థితి అర్థం అవుతుందన్నారు. పోలవరంతో పాటు ఒక్కటంటే ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టలేని జగన్మోహన్‌రెడ్డి ఈ రోజు అంతర్జాతీయ సదస్సును విశాఖలో పెట్టుకున్నారని, దీనికి ఆయన సిగ్గుపడాలన్నారు. చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు నిలబడదని తెలిసి సిఐడి వేరే కేసులపై దృష్టి పెట్టిందని ఆరోపించారు. మోడీకి మసాజ్ చేయడానికి సిఎం ఢిల్లీ వెళ్తున్నాడు తప్ప ఎపికి ఏమీ ఉపయోగం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఉత్తర ఇన్చార్జి చిక్కాల విజయబాబు, రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ, మాజీ ఎమ్మెల్సీ శివకుమారి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

అంతులేని నిర్లక్ష్యం

అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారు. విశాఖలో 80కి పైగా ఐటి కంపెనీలకు సుమారు రూ.30 కోట్ల రాయితీలు విడుదల చేస్తానని, విద్యుత్, సాంకేతిక సమస్యలు పరిష్కరించి ఐటి రంగాన్ని ప్రోత్సహిస్తానని చెప్పి ఆనక సిఎం మరిచారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటన తర్వాత ప్రజలకు ఆరోగ్య సమస్యలు లేకుండా వెంకటాపురం గ్రామంలోనే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి మాట తప్పారు. పంచగ్రామాల సమస్యను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే పరిష్కరిస్తానని అధికారం వచ్చాక పూర్తిగా మౌనవ్రతం పట్టారు. విశాఖలోని పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి మాట ఉత్తిమాటగానే మిగిలింది. విశాఖలో తాగునీటి సమస్యలు తలెత్తుతున్న దృష్ట్యా ఏలేరు నుంచి విశాఖకు నేరుగా పైప్‌లైన్‌ను రూ.3338 కోట్లతో వేస్తానని ఇచ్చిన హామీ హుళక్కే అయ్యింది. హనుమంతవాక ఫ్లై ఓవర్‌కు రూ.45 కోట్లు మంజూరు చేస్తానని ఎయులో జరిగిన ప్రభుత్వ సదస్సులో జగన్ హామీ ఇచ్చారు. ఆ మాటా తప్పారు. పిఎం.పాలెం, కార్‌షెడ్డు, మద్దిలపాలెం, సత్యం జంక్షన్, గాజువాక జంక్షన్‌లలో ఫ్లై ఓవర్ల హామీలన్నీ గాలిలోనే కలిసిపోయాయి. విశాఖకు మెట్రో రైలు నేటికీ రాలేదు. చిట్టివలస జూట్ మిల్లును తెరిపిస్తామన్న మాట బుట్టదాఖలైంది. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ సాధిస్తానని చెప్పిన జగన్ కేంద్రాన్ని కనీసం అడగలేదు. ఎపి టిడ్కో ఇళ్ల సుమారు 15 వేల వరకూ నగరంలో గతంలో ఇచ్చారు వీటిని పూర్తిచేసి, లబ్ధిదారులకు ఇస్తానన్న హామీ నాలుగేళ్లయినా అమలు కాలేదు. జిఒ 296, 388 ప్రకారం గతంలో పట్టాలు ఇచ్చిన వారి ఇళ్లకు రిజిస్ట్రేషన్ హామీ కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా తయారైంది.

అనకాపల్లి పరిస్థితి ఇలా..

జిల్లా సమగ్రాభివృద్ధికి తగిన అవకాశాలున్నాయి. వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామికీకరణకు అవసరమైన వనరులున్నాయి. కరువు, కాటకాలబారిన పడకుండా పంటలు పండించడానికి ఎగువున నీరుంది. ఉపాధి అవకాశాలు కల్పిస్తే పనిచేయడానికి విద్యార్హత కలిగిన యువత వుంది. ఇన్నీవున్నా... పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో జిల్లా వెనుకబాటుతనం నుంచి బయటపడటం లేదు. పార్టీ ఏదైనా, ప్రభుత్వమేదైనా ప్రజల సమస్యలు తీరడంలేదు. ప్రజల పట్ల కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని ప్రభుత్వాలు వీడి, అభివృద్ధికి సమాలోచన చేసేలా ప్రజల నుంచి ఒత్తిడి పెంచేందుకు సిపిఎం ప్రజారక్షణ భేరి నిర్వహిస్తోంది. శ్రీకాకుళం జిల్లా మందసలో ఈ నెల 2న ప్రారంభమైన రక్షణ భేరి బస్సు యాత్ర అనకాపల్లి జిల్లాలో ఈ నెల ఐదున ప్రవేశిస్తోంది. వెనుకబాటుతనానికి కారణాలను, అభివృద్ధికి వున్న అవకాశాలను, సమస్యలు పరిష్కరించుకోవడానికి వున్న మార్గాలను వివరించనుంది.

ప్రధానంగా తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల కింద 75,414 ఎకరాల ఆయకట్టువుంది. ప్రభుత్వాలు హామీ ఇచ్చినట్టు పోలవరం ఎడమ కాలువ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసి, ఏలేరు కాలువ నీటిని సాగునీటికి మళ్లించగలిగితే సాగుయోగ్యమైన 5.57 లక్షల ఎకరాల్లో మరో 4.73 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించేది. కానీ ప్రభుత్వం పోలవరం ఎడమకాలువ పనులు, సుజల స్రవంతికి సరిపడా నిధులు కేటాయించకుండా ఊరిస్తూవస్తోంది. నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలను ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొస్తామని రైతుకు ఇచ్చిన మాట జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తప్పింది. క్రషింగ్ నిలిపివేసిన తుమ్మపాల ఫ్యాక్టరీని తెరిపించలేదు సరికదా...ఈ ప్రభుత్వం తాండవ, ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్‌ను నిలిపివేసింది. ఎన్ఎఓబి, సెజ్, పరవాడ ఫార్మా నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామన్న మాట అమలుకాలేదు. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. నల్ల బెల్లంపై ఆంక్షలు ఎత్తివేసి, బెల్లానికి పూర్వవైభవం తీసుకొస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు. పాడి రైతుకు ప్రోత్సాహకంగా లీటర్ పాలుకు రెండు రూపాయలు చొప్పున చెల్లిస్తామన్న చెప్పి మాట తప్పింది.

ఘనంగా ఐసిఐడి కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి గురువారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆయన వెంట రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఉన్నారు. ముఖ్యమంత్రి ఉదయం 8.55 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఎంపీలు బివి.సత్యవతి, జి.మాధవి, డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు, జాయింట్ కలెక్టర్ కెఎస్. విశ్వనాథన్, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో 9.08 గంటలకు అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొనేందుకు మధురవాడ వెళ్లారు.

కార్యక్రమం అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.10 గంటలకు విమానాశ్రయానికి చేరుకొని 12.22 గంటలకు గన్నవరానికి బయలుదేరి వెళ్లారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వీడ్కోలు పలికారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని విశాఖ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల వైసిపి సమన్వయకర్తలు కెకె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్ వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు ముఖ్యమంత్రిని కలిసి సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వేతన సవరణ చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బిఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన సవరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం డాబాగార్డెన్స్‌లోని బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జాయింట్ ఫారం ఆఫ్ నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ అండ్ అసోసియేషన్స్ బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యాన జరిగిన నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బి.లక్ష్మీనారాయణ, ఎస్‌బి.దొర మాట్లాడుతూ, యాజమాన్యం తీసుకున్న అసమంజసమైన వైఖరి కారణంగా వేతన సవరణలో ప్రతిష్టంభన కొనసాగుతుందన్నారు. ఎగ్జిక్యూటివ్‌ల కొత్త పే స్కేళ్లను ఈసరికే మూడవ పే రివిజన్ కమిటీ సిఫార్సు చేసిందని గుర్తు చేశారు. అయితే నాన్ ఎగ్జిక్యూటివ్ పేస్కేళ్లను ఖరారు చేసేందుకు, యాజమాన్యం గుర్తింపు యూనియన్ల మధ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే జాప్యం జరిగిందని, వేతన సవరణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.లచ్చిరాజు, రమణ, అచ్యుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం

విజిలెన్స్ అదనపు ఎస్‌పి స్వరూపరాణి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని విజిలెన్స్ అదనపు ఎస్‌పి స్వరూపరాణి పేర్కొన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా 'అవినీతికి నో చెప్పండి, జాతి కోసం అంకిత భావంతో పని చేయండి' అనే స్లోగన్‌తో గురువారం ఎంవిపి కాలనీ కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన కోసం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, హోటల్స్‌లో కల్తీ, దుకాణాల్లో తూకంలో తేడాలు ఉంటే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు, సమత, ఎవిఎస్ రాజా కాలేజీ విద్యార్థులు, ప్రజలు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విజెఎఫ్ సభ్యత్వ రెన్యువల్ గడువు పొడిగింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వైజాగ్ జర్నలిస్టు ఫోరం సభ్యత్వ రెన్యువల్‌ను పొడిగించారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు వైజాగ్ జర్నలిస్టు ఫోరం సభ్యుల సభ్యత్వ రెన్యువల్ కొరకు 2015 సంవత్సరం నాటి సభ్యుల జాబితా పరిగణనలోకి తీసుకుని, ఆ నాటికి సభ్యులుగా భావించిన 703 మంది సభ్యుల యొక్క జాబితాను వైజాగ్ జర్నలిస్టు ఫోరం నోటీసు బోర్డు నందు గత నెల 20న పొందుపరిచిన సంగతి తెలిసిందే. ఈ జాబితాలో గల సభ్యులు వారి మెంబర్ షిప్ రెన్యువల్‌కు సూచించబడ్డ పత్రాలను సమర్పిస్తూ ఈ నెల 2వ తేదీ లోగా రెన్యువల్ చేసుకోవాలని గతంలో ప్రకటించారు. ఈ నెల 2వ తేదీ నాటికి వచ్చిన రెన్యువల్ దరఖాస్తులు సంఖ్య ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, సభ్యుల అభ్యర్థనను పరిగణన లోనికి తీసుకుని రెన్యువల్‌ను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు, గురువారం సాయంత్రం రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒక ప్రకటన చేశారు. వచ్చిన రెన్యువల్ దరఖాస్తులు పరిశీలించి ఈ నెల 14వ తేదీ నాటికి మెంబర్ షిప్ రుసుం చెల్లించాల్సిన సభ్యుల తుది జాబితా వైజాగ్ జర్నలిస్టు ఫోరం నోటీస్ బోర్డులో పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎలక్షన్ షెడ్యూలు తేదీలను తెలియజేయనున్నట్లు తెలిపారు.

ఎంవిపి సిఐ సంజీవరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఎంవిపి పోలీస్‌స్టేషన్ సిఐగా జి.సంజీవరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2004 బ్యాచ్‌కు చెందిన సంజీవరావుకు విజయనగరంలోను, విశాఖపట్నంలోని కంచరపాలెం, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లలోను పనిచేసిన అనుభవం ఉంది. సిబ్బందితో కలిసి శాంతి భద్రతలను కాపాడుతానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా సిఐ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సంజీవరావుకు పోలీస్‌స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సిఐ హెచ్.మల్లేశ్వరరావు వీఆర్‌కు బదిలీపై వెళ్లారు.

943వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను విరమించాలని డిమాండ్ చేస్తూ కార్మిక ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 943వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.నర్సింగరావు, డివైఎఫ్ఐ నాయకుడు కె.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్, శాంతి భద్రతలపై అవగాహన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలో శాంతిభద్రతలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఎడిసిపి జి.శ్రీనివాసరావు ఆధ్వర్యాన గురువారం మద్దిలపాలెం లోని వంశీ ఫంక్షన్ హాల్‌లో ట్రాఫిక్ కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ట్రాఫిక్‌పై అవగాహన, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపటం, పరిమితికి మించి వాహనాలపై ప్రయాణం, దురుసుగా వాహనాలు నడపటం. సిగ్నల్ జంప్, ఓవర్ టేకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీపై ఆర్‌టిసి డ్రైవర్లకు వివరించారు. పాఠశాలలు, కళాశాలల ప్రారంభం, విడిచిపెట్టే సమయాలపై ఆయా యాజమాన్యాలతో చర్చించారు. షాపు ఓనర్లు తీసుకోవల్సిన జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి జాన్ మనోహర్, ద్వారక లా అండ్ ఆర్డర్ ఎసిపి ఆర్‌విఎస్ఎన్.మూర్తి, ట్రాఫిక్ సిఐ కెవిఎన్ఎస్.ప్రసాద్, క్రైమ్ సిఐ ఇమ్మానియేల్‌రాజు, ఎంవిపి లా అండ్ ఆర్డర్ సిఐ జి.సంజీవరావు, ఎస్ఐలు, ఆటో కార్మికులు, ఆర్‌టిసి ఉద్యోగులు, లారీ అసోసియేషన్ నాయకులు, మద్యం షాపు యజమానులు, ఇతర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL –CUM III ADDITIONAL DISTRICT JUDGE (FAMILY COURT) AT VIZIANAGARAM
M.O.P. 193/2013

Between:
Mandali Sankara Rao ......Petitioner
And :
Seelavalasa Ramulappadu and others .....Respondents

R-2: Sngupuram Devi, D/o Satyanarayana Hindu, Aged 22 years, Owner of Motor Cycle Bearing No. AP 31 CD 8578, Residing at Door No. 9-9-56, Mashid, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **10-11-2023** for notice to the 2nd respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court.

If you not appear on the said date the above matter will be decided exparte.

P.A.N. Raju
Advocate for the petitioner
Vizianagaram

THE HONOURABLE COURT OF THE XIII th ADDITIONAL DISTRICT COURT AT GAJUWAKA
O.S.No. 61 / 2015

Between:
Vyda Rama Rao . . . Plaintiff
And:
U.Appalanagesamma @ Others . . . Defendants

D-22 :
Smt. Ch.Rama Lakshmi
R/at. D.No. 2-26-40,
Mindi Village,
Opposite BHPV,
Visakhapatnam - 5300012.

Whereas Y.Rama Rao, has instituted a suit against you for partition you are hereby summoned to appear is this court is person on **24-11-2023 at 10-30 A.M.** to answer the claim and you are directed to produce on that day all the document upon which you intend to rely to support of your defence. Take notice that, in default of your appearance on the day before mentioned the suit will be heard under determined in your absence.

M.PAVANI
Advocate,
Gajuwaka,
Visakhapatnam.
Cell : 9490264133

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి కమ్ మహిళా కోర్టు, విశాఖపట్నం

Between: **O.S. 106/2022**
గోళ్ల రాహుల్ ...వాది
And:
రెడ్డి గంగులు & అదర్స్ ...ప్రతివాది

సమన్సు

To,
ప్రతివాది-4: కలిని రవిప్రసాద్, S/o. లేటు అప్పారావు, హిందు, వయస్సు 52సం॥లు, నివాసం: యం.ఆర్.ఓ. ఆఫీసు దగ్గర, ఎలమంచిలి, విశాఖపట్నం జిల్లా.
ప్రతివాది-7: M/s. శ్రీ నరసింహ టౌన్‌షిప్ ప్రై.లి. రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, కలిని రవిప్రసాద్, అడ్రస్ డిటో

పై నెంబరు దావా నందు పై తెలిపిన వాది గారు మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా నందు మీకు కోర్టు ద్వారా పంపిన సమన్సు మీరు అందుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్సు జారీచేసియున్నారు. కావున పై దావాలో మీ హాజరు కొరకు తేది. 20-11-2023న వాయిదా అయి వున్నది. ఆ దినమున మీరు ఉ॥ గం॥10.30ని॥లకు స్వయంగాగాని, వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియెడల పైదావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలులేవని భావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
P. SRIDHAR MANIKANTA
Advocate visakhapatnam

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కమ్ ఫ్యామిలీ జడ్జి, విశాఖపట్నం
F.C.O.P. 2432/2022

Between:
కంచరపు రామకృష్ణ ...పిటీషనర్
And:
కంచరపు చిన్ని (పోలిదాసు) ...రెస్పాండెంట్

నోటీసు

To,
ది రెస్పాండెంట్: కంచరపు చిన్ని (పోలిదాసు)
W/o. కె. రామకృష్ణ, హిందు, వయస్సు 32 సం॥లు, నివాసం: డోర్ నెం. 38-4-71, రెండవ అంతస్తు, మహారాణి వీధి, మర్రిపాలెం, విశాఖపట్నం.

పై నెంబరు పిటీషన్ నందు పై తెలిపిన పిటీషనర్ గారు మీపై విడాకుల కొరకు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు మీరు అందు కొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసియున్నారు. కావున పై పిటీషన్‌లో మీ హాజరు కొరకు తేది. 17-11-2023న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉ॥ గం॥10.30ని॥ లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పై పిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
V. CHANDRASEKHAR
Advocate Visakhapatnam

ప్రయాణికుల ప్రయాస!

- నాలుగు లైన్ల రహదారితో కొత్త కష్టాలు
- బస్‌ల కోసం ప్రజల పడిగాపులు
- స్టాప్‌లకు వెళ్లాలంటే డివైడర్లు దాటాల్సిందే..
- నిలువనీడ లేక అనునిత్యం అగచాట్లు

తగరపువలస జంక్షన్ వద్ద నాలుగు లైన్ల జాతీయ రహదారి

ప్రజాశక్తి - తగరపువలస : జాతీయ రహదారుల విస్తరణ తర్వాత తగరపువలస జంక్షన్‌లో ప్రయాణికులకు కొత్త కష్టాలు వచ్చాయి. ఈ సెంటర్‌లో వెంకటేశ్వర మెట్ట, జీడి పప్పుల దుకాణాల వద్ద బస్సుల కోసం వచ్చే ప్రయాణికులకు, నానా అగచాట్లు తప్పడం లేదు. విశాఖ నుంచి విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్లే బస్‌ల కోసం వేచియుండే ప్రయాణికులకు గతంలో అన్ని బస్సులు అందుబాటులో ఉండగా, ఫ్లైవర్ నిర్మాణం తర్వాత సర్వీస్ రూట్‌లో వచ్చే బస్సులు కొన్నింటికే పరిమితమయ్యాయి. ఫ్లైవర్ పైనుంచి వెళ్లే బస్సులకు జీడిపప్పు దుకాణాల సెంటర్ వద్ద స్టాప్ లేదనే చెప్పాలి. ఇక వెంకటేశ్వర మెట్ట వద్ద బస్ ఎక్కాలన్నా, దిగాలన్నా నిత్యం వాహనరద్దీతోఉండే నాలుగులైన్ల రహదారి దాటాలంటే ప్రమాదభరిత సాహసమేనని చెప్పకతప్పదు. తగరపువలసలో దిగే ప్రయాణికులు ఉంటేనే తప్ప బస్‌లు ఆగని పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. వెంకటేశ్వర మెట్ట వద్ద బస్‌షెల్టర్ ఉన్నా, జీడిపప్పు దుకాణాల వద్ద బస్‌స్టాప్ లేక పోవడంతో ఎండ, వానల్లో ఆరుబయటే పడిగాపులు పడాల్సిందే.

షెల్టర్ ఒకచోట...బస్సులు నిలిపేది మరో చోట..

నాలుగు లైన్ల జాతీయ రహదారి విస్తరణ ఎవరి ప్రయోజనాల కోసమనే విమర్శలు వినిపిస్తున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే ప్రయాణికులు వెంకటేశ్వర మెట్ట బస్‌షెల్టర్ వద్ద నాలుగో లైన్ రోడ్డు వద్ద వేచియుంటే, ఫ్లైవర్‌పై వచ్చేవన్నీ మూడోలైన్‌లోంచి వచ్చిపోతుంటాయి. అలాగని మూడో లైన్ వద్ద బస్‌ల కోసం ప్రయాణికులు వేచియుండే పరిస్థితి లేదు. దీంతో ఒక్కోసారి గంటల తరబడి పడిగాపులు పడి, చివరకు ఓపిక నశించి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు.

జంక్షన్‌కు రావాలంటే అవస్థలే...

స్థానిక జంక్షన్ నుంచిఅటు వెంకటేశ్వరమెట్ట, ఇటు జీడిపప్పు దుకాణాల వద్దకు బస్సు కోసం వెళ్ళాలన్నా, అక్కడ బస్సు దిగి జంక్షన్‌కు రావాలన్నా ప్రయాణికులకు నానా అవస్థలు తప్పడం లేదు. సుమారు రెండు కిలోమీటర్లకు పైగా దూరం వెళ్ళాల్సి ఉంటుంది. కాస్తోకూస్తో లగేజీ ఉన్నా, లేకుంటే చిన్న పిల్లలు,మహిళలు, వృద్ధులు వుంటే వారు పడే ఇబ్బందులు వేరే చెప్పనక్కర లేదు. ఇక మండుటెండలోనైనా, వర్షం కురిసినప్పుడైనా అంతదూరం వెళ్లడం ప్రయాణికులకు ఇబ్బందికరమే.

ముందుచూపు లేకపోవడం వల్లే...

జాతీయ రహదారి అభివృద్ధి సమయంలో అన్ని కూడళ్లను ఒకే విధంగా పరిగణించకుండా, స్థానిక పరిస్థితులను బట్టి పనులు చేపడితే ప్రజలకు కొత్త కష్టాలు వచ్చేవి కాదనడానికి తగరపువలస జంక్షన్‌లోని పరిస్థితులే నిదర్శనం. ఇక్కడ ముందుచూపు లేకుండా చేపట్టిన పనుల వల్ల నాలుగులైన్ల విస్తరణ పనులు చేపట్టడం, ప్రయాణికులకు సౌకర్యవంతంగా బస్‌షెల్టర్ ఏర్పాటు విషయంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలూ ఉన్నాయి ఇక అండర్ పాస్‌వే నిర్మాణం సైతం అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగా చేపట్టాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, ఆర్అండ్‌బి, సంబంధిత ఇతర అధికారులు దీనిపై దృష్టిపెట్టి, తగరపువలస జంక్షన్‌లో ప్రయాణికుల కష్టాలకు విముక్తి కల్పించాలని పలువురు కోరుతున్నారు.

జంక్షన్ మీదుగా బస్సులు నడపాలి

తగరపువలస జంక్షన్‌లో నుంచి ఆర్‌టిసి బస్సులు నడపాలి. తద్వారా ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుంది. ఆర్‌టిసికి ఆదాయమూ వస్తుంది. ఇపుడు ప్రయివేటును ఆశ్రయించక తప్పడం లేదు.

కాసా శేఖర్, తగరపువలస

అవస్థలు పడుతున్నాం

తగరపువలస జంక్షన్‌లోకి ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్, సాధారణ బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్లాలంటే అటు జీడిపప్పు దుకాణాలు, ఇటు వెంకటేశ్వర మెట్ట వద్దకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లక తప్పడం లేదు.

జోగ వెంకటరావు,తగరపువలస

ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో?

వెంకటేశ్వర మెట్ట బస్‌షెల్టర్ వద్ద ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియని పరిస్థితి. నాలుగులైన్ల రోడ్డులో శివారు లైన్‌లో నిలుచుంటే అనేకసార్లు మధ్యలైన్‌లోంచి బస్సులు వెళ్లిపోతున్నాయి.అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలి.

ఎస్.అప్పలనాయుడు,చిట్టివలస.

జూపార్కులో ఎలుగుబంటి మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో దివ్య(20) అనే పేరు గల ఆడ ఎలుగుబంటి గురువారం మధ్యాహ్నం మృతి చెందింది. దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలతో దివ్య బాధ పడుతోందని వెటర్నరీ అసిస్టెంట్ తెలిపారు. 2003లో ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలోనే దివ్య జన్మించింది. అడవిలో ఎలుగు బంటి జీవిత కాలం 15 ఏళ్ల నుంచి 20 ఏళ్లఉంటుంది.

నిత్య అన్నసమారాధన

ప్రజాశక్తి - ఆరిలోవ : పదోవార్డు పాతడెయిరీఫారం, ఇందిరానగర్‌లో మణికంఠ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిత్య అన్నసమారాధనను గురువారం ప్రారంభించారు. 41 రోజుల పాటుప్రతిరోజూ వెయ్యి నుంచి 1500మంది వరకు భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తామన్నారు. తొమ్మిదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు మణికంఠ ప్రసాదస్వామి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వామి వేమన శ్రీనివాస్, సిరికోల ప్రసాదరావు, నింగిబోతు శ్రీనివాసరావు, బిఆర్‌కె.నాయుడు, జెఎల్.నాయుడు, పూజారి సత్యనారాయణ పాల్గొన్నారు

అక్షయపాత్ర వంటశాలను సందర్శన

ప్రజాశక్తి- ఆనందపురం : గంభీరంలోని అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలను జాగృతి సంస్థ సభ్యులు సందర్శించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో జాగృతి యాత్రలో భాగంగా జి-20 దేశాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక యువత 550 మంది పాల్గొన్నారు. ఈ నెల 28న ముంబయిలో పారంభమైన జాగృతి యాత్రలో దేశంలోని 10 మహానగరాల సందర్శనకు 18 భోగీలు కలిగిన ఒక ప్రత్యేక రైలులో విశాఖ చేరుకుని,అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలను సందర్శించగా, అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస దాని నిర్వహణను వివరించారు. ఈ యాత్రలో భాగంగా మధురైలోని అరవింద్ కంటిఆసుపత్రి, బెంగుళూరులోని ఇన్ఫోసిస్ సంస్థ, మద్రాసులోని ఇంఫీల్డ్ కర్మాగారాన్ని సందర్శించనున్నారు.

ఎయులో లిక్విడ్ క్రిస్టల్స్‌పై జాతీయ సదస్సు

ఎయు రెక్టార్ సమతను అభినందిస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఆంధ్ర విశ్వ విద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో నిర్వహిస్తున్న 20వ లిక్విడ్ క్రిస్టల్స్ జాతీయ సదస్సును ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూ భౌతిక శాస్త్ర విభాగం సర్ సి.వి రామన్ నుంచి స్ఫూర్తిని పొందిందని, తరువాతి కాలంలో ఆయన శిష్యులు ఆచార్య సూరి భగవంతం బలమైన పునాదులు నిర్మించారన్నారు. నేడు భారత్ అణుశక్తి, అంతరిక్షం, ఐటీ తదితర రంగాలలో అద్వితీయ ప్రగతిని సాధిస్తోందన్నారు. ఎల్సీడీల ఆవిష్కరణ తదనంతర మార్పులు వివరించారు. మూడు రోజుల సదస్సును పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్ఆర్ఐ ఎమిరిటస్ ప్రొఫెసర్ కెఎ సురేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఏయూలో లిక్విడ్‌క్రిస్టల్స్‌పై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఈ రంగంలో పిసి పతి చేసిన పరిశోధనలు, కృషిని వివరించారు. దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలలో ఈ రంగలో జరుగుతున్న ప్రగతిని, శాస్త్రవేత్తల కృషిని వివరించారు.

ఇండియన్ లిక్విడ్ క్రిస్టల్ సొసైటీ అధ్యక్షుడు ఆచార్య రవీంధర్ మాట్లాడుతూ లిక్విడ్ క్రిస్టల్స్‌పై పరిశోధనలు దేశ వ్యాప్తంగా విభిన్న విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న విధానం వివరించారు. ఈ సందర్భంగా అందించే పలు అవార్డులను ప్రకటించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనివాసరావు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం డీన్ ఆచార్య కె.బసవయ్య, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.రామకృష్ణ, నాంచారరావు తదితరులు ప్రసంగించారు. సదస్సులో దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలకు చెందిన పరిశోధకులు, ఆచార్యులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో ఓరియంటేషన్

పీజీ విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ విజయ కుమార్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేషన్ వైద్యవిద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవివి విజయకుమార్ పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పివి సుధాకర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత రత్న కుమారి పాల్గొన్నారు

భీమిలి ఎంపిడిఒకు ఉద్యోగోన్నతి

- విజయనగరం విజిలెన్స్ అధికారిగా వెంకటరమణ

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక ఎంపిడిఒ పి వెంకటరమణ ఉద్యోగోన్నతి లభించింది. విజయనగరం జిల్లా విజిలెన్స్ అధికారిగా నియమించగా, గురువారం బదిలీపై వెళ్లారు. కాగా భీమిలి ఎంపిడిఒగా ఆనందపురం ఎంపిడిఒ ఎ.లవరాజుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించగా, ఆయన గురువారం విధుల్లో చేరారు.

ప్లాస్టిక్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనాలి

పరిశ్రమల యజమానులకు ఆ శాఖ జెడి గణపతి సూచన

ప్రజాశక్తి -గాజువాక : వచ్చేనెల 7 నుంచి 11వరకు ముంబయిలో నిర్వహించే ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్‌లో ఆటోనగర్‌లోని పరిశ్రమల యజమానులంతా పాల్గొని విజయవంతం చేయాలని పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సిహెచ్.గణపతి పిలుపునిచ్చారు. గురువారం గాజువాకలో దీనికి సంబంధించి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ, ఎగ్జిబిషన్‌లో ప్లాస్టిక్‌కు సంబంధించి అధునాతన, తాజా పరిజ్ఞానానికి సంబంధించినవి ప్రదర్శిస్తారని, వాటిపై అవగాహన కోసమైనా ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధమని, అయితే ఇతరత్రా అన్ని విషయాల్లో రీసైక్లింగ్ ప్లాస్టిక్ అవసరం ఉందన్నారు.. వాసవ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో రీసైక్లింగ్ ప్లాస్టిక్‌కు మంచిరోజులు రాబోతున్నాయని, మన దేశం ఏటా రూ.35వేల కోట్ల విలువైన ప్లాస్టిక్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు. ఐలా ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, చైనా మాదిరిగా ప్లాస్టిక్ పరిశ్రమలన్నీ ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ డైరెక్టర్ చంద్రమౌళి, గాజువాక ఆటోనగర్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి సర్కారుకు అంతిమ ఘడియలు

ప్రజాశక్తి- పెందుర్తి : జనసేన, తెలుగుదేశం కూటమి కలయికతో వచ్చే ఎన్నికలలో ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్న వైసిపికి, జగన్మోహనరెడ్డి సర్కారుకు అంతిమ ఘడియలు వచ్చి, గద్దె దిగక తప్పదని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ అన్నారు. గురువారం పెందుర్తిలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి శివశంకర్ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సిఎం జగన్‌కు ఎక్కడికెళ్లినా ఇబ్బందులు ఉన్నాయని, అందుకే ప్రశ్నించేవారిని నిర్బంధించి పర్యటనలు చేస్తున్నారన్నారు. గురువారం సిఎం విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంలో తనను పోలీసులు గృహ నిర్బంధం చేశారన్నారు. జగన్‌కు భజన చేసిన వారికి మాత్రమే భావప్రకటనాస్వేచ్ఛ ఉందన్నారు. టిడిపి, జనసేన హిట్ కాంబినేషన్‌తో జగన్‌పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయన్నారు.

శివశంకర్‌కు బివి.రామ్‌శుభాకాంక్షలు

సిఐటియు పోరాట ఫలితం

హెల్త్ అలవెన్స్ బకాయి విడుదలపై హర్షం

హర్షం వ్యక్తం చేస్తున్న జివిఎంసి పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- మాధవధార : సిఐటియు పోరాటాల వల్ల జివిఎంసి పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల హెల్త్ అలవెన్స్ బకాయిలను విడుదలయ్యాయని, ఇది సిఐటియు పోరాటాల ఫలితమేనని యూనియన్ కంచరపాలెం జోన్ నాయకులు శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం 51వవార్డు కళింగనగర్‌లో పారిశుధ్య కార్మికులతో విజయోత్సవ సభ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల హెల్త్ అలవెన్స్ బకాయి విడుదల చేసినప్పటికీ, మరో మూడు నెలల బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణమే పారిశుధ్య కార్మికుల ఖాతాల్లో వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి. పాపయ్య, ఎన్.వీరభద్రుడు, ఎస్.పోలయ్య, హెచ్.దేవి, కనకమహాలక్ష్మి, బి.లక్ష్మి, ఎస్.దాలయ్య, ఆర్.అప్పలరాము, పి.సూర్యకాంతం ఇ.వెంకన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



బ్రోచర్లను అందజేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు అన్నారు గురువారం 25వ వార్డులో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద ఆధ్వర్యంలో గ్రౌండ్ బేకరీ వెనుక ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ప్రచారం చేసి, బ్రోచర్లను అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

అన్నసమారాధనలో వడ్డిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ :దసరా నవరాత్రులను పురస్కరించుకొని 10వ వార్డు రవీంద్రనగర్, బిఎన్ఆర్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన మహా అన్నసమారాధనను స్థానికఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. భక్తులకు స్వయంగా వడ్డించారు. రవీంద్రనగర్, ఆదర్శనగర్, పాతడెయిరీఫారం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, ఒమ్మి అప్పలరాజు, గాడు అప్పలనాయుడు, కేతా సత్యనారాయణ పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ చేస్తున్నా వేతనాలివ్వరా..!

చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారిశుధ్య కార్మికుల ఆవేదన

ఆవేదన చెందుతున్న చంద్రంపాలెం పాఠశాల పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - పిఎం పాలెం: నాలుగు నెలల వేతన బకాయి చెల్లించాలని చంద్రంపాలెం ఉన్నతపాఠశాల శానిటరీ వర్కర్స్ డిమాండ్ చేశారు. పండుగ రోజున కూడా పస్తులుండాల్సిన పరిస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలోనే అత్యధిక విద్యార్థులకు కలిగిన చంద్రంపాలెం పాఠశాలలో ప్రస్తుతం 3706మంది విద్యార్థులున్నారని, ఇక్కడ శానిటేషన్ పనులకు కేవలం ఏడుగురే సిబ్బంది. ఉన్నామన్నారు. . పాఠశాల పరిశుభ్రతకు వెట్టిచాకిరీ చేస్తున్నా, తమకు నాలుగు నెలులుగా వేతనాలు చెల్లించలేదని వీరంతా వాపోతున్నారు. నెలకు అరకొరగా ఇచ్చే రూ.ఆరు వేలను నెలల తరబడిఇవ్వకపోతే జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. అనునిత్యం తమ పాఠశాలకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రముఖులు వస్తున్నారని, వారు వచ్చారంటే ఒకటికి రెండుసార్లు చేసిన చోటనే మళ్లీమళ్లీ శుభ్రపరచాలంటూ తమకు మరింత అదనపు పని చెబుతున్నారే తప్ప, తమ వేతన బకాయి గోడును ఎవరూ పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి దసరా పండుగను జరుపుకున్నామని, కనీసం దీపావళికైనా తమ వేతన బకాయి చెల్లించాలని వేడుకున్నారు.

భూముల వివరాలను ఆన్‌లైన్ చేసి పట్టాలివ్వాలి

డిటికి వినతిపత్రం ఇస్తున్న తర్లువాడ దళితులు

ప్రజాశక్తి-ఆనందపురం: డీపట్టాలిచ్చి, అనుభవంలో ఉన్న భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సమగ్రభూహక్కు పట్టాలివ్వాలని మండలంలోని తర్లువాడ ఎస్‌సి కాలనీ చెందిన దళితులు కోరారు. ఈమేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు.

1980లో తర్లువాడ ఎస్‌సి కాలనీకి చెందిన 55మంది దళితులకు సర్వేనెంబర్ 72లో ఒక్కొక్కరికి రెండేసి ఎకరాల భూమిని డిపట్టాలుగా ఇచ్చారన్నారు. వీటికి సంబంధించిన టైటిల్‌డీడ్, పాసుపుస్తకాలున్నాయని, అలాగేనాటి నుంచి నేటివరకు జీడితోటలు, కూరగాయల పంటలు వేసి ఫలసాయంతో జీవనోపాధి పొందుతున్నామన్నారు. సమగ్ర భూసర్వేలో భాగంఆ తమ భూముల వివరాలను ఆన్‌లైన్ చేయాలని విఆర్‌ఒను కోరగా, సర్వేనెంబరు తప్పుగా ఉందంటున్నారన్నారు. సర్వేనెంబరు తప్పును సరిదిద్ది, భూముల వివరాలను ఆన్‌లైన్ చేసి పట్టాలను ఇవ్వాలని కోరారు. డిటికివినతిపత్రం అందజేసిన వారిలో చందల అప్పలరాజు, కొండ్రు గణేష్, కొండ్రు దుర్గారావు, చందల పైడితల్లి ఉన్నారు.

నగరంలో నాటకోత్సవాల సందడి

జనవరి 4-7 తేదీల్లో రాష్ట్రస్థాయి కథా నాటికల పోటీల నిర్వహణ

ప్రజాశక్తి - సీతమ్మధార: వచ్చే ఏడాది జనవరి 4, 5, 6, 7 తేదీల్లో విశాఖలో రాష్ట్రస్థాయి కథా నాటిక పోటీలు జరగనున్నాయని మాజీ మంత్రి, రచయిత, సాహిత్య ప్రయోక్త దాడి వీరభద్రరావు వెల్లడించారు. ఇది కళాభిమానులకు, సాహితీవేత్తలకు ఉత్సవాల విందు కానుందన్నారు. గురువారం పౌరగ్రంథాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అజో విభో కందాళం ఫౌండేషన్, రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన 31వ వార్షిక సభల విశిష్ట పురస్కారాల వివరాలను వెల్లడించారు.

విశాఖలో 30ఏళ్లుగా ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న సాహిత్య నాటిక ఉత్సవాల్లో భాగంగా నాలుగు రోజులు పాటు నిర్వహించే వేడుకల్లో ఉదయం సాహిత్య గోష్టి, సాయంత్రం నాటకాల ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని, నాటకాలను ప్రేక్షకులకు చూపించడం తమ లక్ష్యమన్నారు. సాహిత్యంలో అత్యంత ప్రతిభ చూపిన వారికి రూ.లక్ష నగదుతో పాటు పురస్కారాలను అందజేస్తామన్నారు. నాటికలకు ప్రచురణకర్తలు కరువైన పరిస్థితుల్లో తమ ఫౌండేషన్ ద్వారా అనేక ప్రచురణలు వెలుగులోకి తెచ్చామన్నారు.

అజో విభో కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజోస్యుల సత్యనారాయణ మాట్లాడుతూ, నాటకోత్సవాల ప్రారంభం రోజున నాటక పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి.రమణమూర్తి మాట్లాడుతూ సాహిత్యంలో నిష్ణాతులకు సడన్ మనీ ప్రైజ్ కింద ఐదుగురికి రూ.10 వేలు చొప్పున అందజేస్తామన్నారు. ఈ పోటీలకు, ఇంకా ప్రచురణ కాని 36 నాటికలు పరిశీలనకు వచ్చాయని, వీటిలోని 8,9 నాటికలు ప్రదర్శిస్తారన్నారు. కళా, సాహిత్య అభిమానులు, నగర ప్రజలు ఈ ఉత్సవాలో పాల్గొని నాటకోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బాదంగిరి సాయి పాల్గొన్నారు.

మంచినీటి బోర్లు ప్రారంభం

బోరు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఐదో వార్డు వైఎస్ఆర్ కాలనీ, పిపి.కాలనీ-1లో ఏర్పాటు చేసిన మంచినీటి బోర్లను స్థానిక వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్పనగర్‌లో రూ.1.15కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్‌కు పైప్‌లైన్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే సాయిరాంకాలనీలో తాగునీటి ప్రాజెక్టు గత జివిఎంసి కౌన్సిల్ సమావేశాల్లో ఆమోదించి, 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుకు పంపారని, ఆ పనులు కూడా త్వరలోనే ప్రారంభమౌతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, నమ్మి శ్రీను, ఈగల రవి పాల్గొన్నారు.

మానవ హక్కులు అందరికీ సమానం

ప్రజాశక్తి -ములగాడ : దేశాభివృద్ధి, శాంతి సాధనకు అందరికీ సమన్యాయం ఉండాలని, మానవ హక్కులు అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని సెయింట్ ఆన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఇపిఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో 'సామాజిక న్యాయం'పై ప్రత్యేక సదస్సులో మాట్లాడుతూ మానవ హక్కులు, చట్టాలు, వనరులు ప్రజలందరికీ కుల,మత,వర్గ, వర్ణ విచక్షణ లేకుండా అందుబాటులోకి తేవాలన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై. అనసూయాదేవి మాట్లాడుతూ ధనిక,పేదల మధ్య అంతరాలు సాధ్యమైనంత వరకు తొలగించాలని, అప్పుడే ఆర్థిక న్యాయం చేకూరుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయభావనపై క్విజ్‌పోటీలను నిర్వహించారు.

బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ సచివాలయం పరిధిలో ఇటీవల మృతి చెందిన జి నరసింగరావు భార్య మల్లీశ్వరికి వైఎస్ఆర్ బీమా కింద తక్షణ సాయంగా రూ.పది వేలను స్థానిక వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు గురువారం అందజేశారు. మిగిలిన రూ 4.90లక్షలను నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు

యోగాలో 'ఎంవిఆర్' విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న రామారావు

ప్రజాశక్తి -గాజువాక: యోగాలో గాజువాక ఎంవిఆర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఉత్తర కోస్తా స్థాయిలో యోగా పోటీల్లో ఎంవిఆర్ కళాశాల యోగ విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ రామారావు, ప్రిన్సిపల్ బాలకృష్ణ, టీచర్ నరేంద్ర, తదితరులు అభినందించారు.

స్కూల్ గేమ్స్ క్రికెట్ కెప్టెన్‌గా విక్రాంత్

విక్రాంత్‌ను అభినందిస్తున్న కాలేజీ డైరెక్టర్ శ్రీనివాస్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్- 17 విభాగంలో రాష్ట్ర జట్టు క్రికెట్ కెప్టెన్‌గా స్థానిక సన్ స్కూల్ 10వ తరగతి విద్యార్థి కెవి విక్రాంత్ కౌల్ ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. అనకాపల్లి స్టేడియంలో గతనెల 13న జరిగిన క్రికెట్ టోర్నీలో విక్రాంత్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విక్రాంత్‌ను స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ అభినందించారు

డయాలసిస్ రోగికి పింఛను అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు లక్ష్మీనగర్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న అప్పారావుకు ఫించను అందజేసారు. గురువారం బాధితునికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పింఛను సొమ్మును అందజేసారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు బేత దుర్గారావు, వెంకట రెడ్డి పాల్గొన్నారు..

ఫించను అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

మంత్రుల బస్సు యాత్ర నేపథ్యంలో

సిపిఎం, రైతు నాయకుల అరెస్టు

ప్రజాశక్తి-కె.కోటపాడు

వైసిపి ప్రభుత్వ మంత్రులు సామాజిక సాధికార బస్సు యాత్ర వి.మాడుగులలో గురువారం నిర్వహించిన నేపథ్యంలో దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల్లో సిపిఎం, రైతు సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. తీవ్ర వర్షా భావ పరిస్థితుల వలన ఎండిపోయిన వరి పంటలను పరిశీలించడానికి వెళ్తున్న ఏపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, సిపిఎం కె.కోటపాడు మండల నాయకులు ఎర్రా దేముడును మండలంలోని ఆనందపురం గ్రామంలో పోలీసులు అరెస్టు చేసి సబ్బవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. సిపిఎం మండల కన్వీనర్ రొంగలి ముత్యాలనాయుడును ఆనందపురంలో ఆయన షాపు వద్ద నిర్బంధించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

పోలీసు స్టేషన్‌లో నేతలను పరామర్శిస్తున్న ప్రభావతి తదితరులు

డి.వెంకన్నను దేవరాపల్లిలో అరెస్టు చేసి చోడవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. మంత్రుల బస్సు యాత్ర ముగిసిన తరువాత వారిని విడిచిపెట్టారు.

ఐద్వా, సిపిఎం నేతల పరామర్శ

సబ్బవరం : కె.కోటపాడు మండలంలో అరెస్టు చేసి సబ్బవరం పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చిన రైతు నాయకులు నాయనబాబు, సిపిఎం నేత ఎర్రా దేముడును సబ్బవరం పోలీసు స్టేషన్‌లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, సిపిఎం మండల నాయకులు ఉప్పాడ సత్యవతి, మొల్లేటి గౌరీశ్వరరావు పరామర్శించారు. మంత్రుల యాత్ర సందర్భంగా ఇలా ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని ఈ సందర్భంగా ప్రభావతి పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తున్నారనే భయంతో ఈ విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.

అక్రమ అరెస్టులపై రాస్తారోకో

అనకాపల్లి : మంత్రుల బస్సు యాత్ర సందర్భంగా సిపిఎం, రైతు నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గురువారం సిపిఎం నాయకులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో విలయతాండం చేస్తున్న కరువుపట్ల, ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని

రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

పట్టించుకోకుండా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. సిపిఎం పర్యటన సందర్భంగా ముందస్తుగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం పరిపాటిగా వుందేదని, ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే బస్సు యాత్రల సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు పూర్తి విఫలం చెందారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత, నిర్బంధ చర్యలను మానుకొని ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు బి.ఉమామహేశ్వరావు, ఇ.నరసింహమూర్తి, సి.హెచ్. శివాజీ, ఎస్.నాగరమణ, ఎం.రమణ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరరావుకు విఎస్ఆర్ పరామర్శ

ప్రజాశక్తి- విశాఖపట్నం

శస్త్ర చికిత్స చేయించుకొని విశాఖపట్నం కుర్మన్నపాలెంలో విశ్రాంతి తీసుకుంటున్న సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు బుధవారం రాత్రి పరామర్శించారు. ఉమామహేశ్వరరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ఉన్నారు.

ఉపకార వేతనాలు అందజేస్తున్న రాంకీ ప్రతినిధులు

రాంకీ ఫౌండేషన్ ఉపకార వేతనాల పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ ఫార్మాసిటీ రాంకీ ఫౌండేషన్ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యాభివృద్ధి పథకం ద్వారా పేద, నిరుద్యోగుల పిల్లలకు అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని విశాఖ ఫార్మాసిటీ ఎండి డాక్టర్ పిపి లాల్ కృష్ణ కోరారు. రాంకీ కమర్షియల్ హబ్లో రాంకీ ఫౌండేషన్ ఉపకార వేతనాల చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అందరికీ దక్కాలనే సదుద్దేశంతో రాంకీ ఫౌండేషన్ 50 మంది పేద నిరుపేద కుటుంబాల పిల్లలు చదువుకోవడానికి ఉపయోగపడే సుమారు పది లక్షల రూపాయల ఉపకార వేతనాలను మంజూరు చేసినట్లు చెప్పారు.

సీనియర్ జర్నలిస్టు కారునాయుడు పిల్లలకు ఉపకార వేతనాలు

విశాఖ ఫార్మసిటీ ఎండి డాక్టర్ పిపి లాల్ కృష్ణ ఇచ్చిన మాట ప్రకారం సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు రొంగలి కారు నాయుడు పిల్లలు చదువుకోవడానికి అవసరమైన ఉపకార వేతనాలు మంజూరు చేశారు. గురువారం రాంకీ కమర్షియల్ క్లబ్లో రాంకీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమంలో కారు నాయుడు సతీమణి విజయలక్ష్మికి రూ.15000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ ఏజిఎం పివి రాఘవరెడ్డి, సిడబ్ల్యుఎంపి హెడ్ రవికుమార్, లైజనింగ్ ఆఫీసర్ పి. ఎర్రయ్య, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, ఉపకార వేతనాలకు సంబంధించిన లబ్ధిదారులు, రాంకీ ఫౌండేషన్ సిబ్బంది, జర్నలిస్టులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో వడ్డాది విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి వడ్డాది : స్కూల్ గేమ్ ఫెడరేషన్ జూడో పోటీలలో వడ్డాది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గత నెల 28, 29, 30 తేదీలలో అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో వడ్డాది విద్యార్థులు పతకాలు పంట పండించారు. అండర్ 17 బాలికల విభాగంలో ఏ ధనశ్రీ 59 కేజీల పోటీలో సిల్వర్ పథకం సాధించగా, అండర్ 17 బాలుర విభాగంలో కె మనీ 56 కేజీల పోటీలో బ్రాంచ్ మెడల్ సాధించారు. గెలుపొందిన విద్యార్థులను ఇన్చార్జి హెచ్ఎం వెంకట్రావు పిడి నర్సింగరావు, ఇతర సిబ్బంది తోటి విద్యార్థులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సామాజిక న్యాయానికి పెద్దపీట : బొత్స

ప్రజాశక్తి- కె.కోటపాడు

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం మాడుగుల నియోజకవర్గ సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభానికి ముందు కె.కోటపాడు శివాలయం కళ్యాణ మండపంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి విలేకరుల సమావేశంలో బొత్స మాట్లాడారు. కుల మత ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి జగన్ గుర్తింపు పొందారన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడానికి చంద్రబాబు పవన్ కలిశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు, వైసిపి ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఎస్వి.సుబ్బారెడ్డి,

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స

అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, పెట్ల ఉమాశంకర్ గణేష్, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనందకుమార్, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, కె.కోటపాడు ఎంపిపి రెడ్డి జగన్మోహన్, జెడ్‌పిటిసి ఈర్లే అనురాధ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విఘాతం

ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విఘాతం ఏర్పడిందని రాష్ట్ర యూత్ జేఏసీ అధ్యక్షుడు అడారి కిషోర్ కుమార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక ప్రేమ సమాజంలో గురువారం సేవ్ డెమోక్రసీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను టార్గెట్‌గా అరెస్టులు చేయడం హింసించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా చంద్రబాబు నాయుడిని అక్రమ అరెస్టు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ 2024లో వైకాపాను రాష్ట్ర ప్రజలు ఇంటిదారి పట్టిస్తారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈర్లే శ్రీరామ్‌మూర్తి, ఏ ఆర్ జి శర్మ, జనసేన నాయకులు జెర్రిపోతుల రమణాజీ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పొల్నేటి పెంటారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, గణేష్, రేవళ్ల రమేష్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పలు పార్టీల నాయకులు

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి

ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న రైతు నాయకులు

ప్రజాశక్తి-రాంబిల్లి

అనకాపల్లి జిల్లాలో 16 మండలాల్లో పంటలు ఎండిపోయి కరువు కమ్మేయగా, ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించకపోవడం దుర్మార్గమని, వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. మండలంలోని పంచదార గ్రామంలో కర్రి అప్పారావుతో పాటు నాయకులు భీమిశెట్టి రాము, ఆడారి విజ్ఞేశ్వరరావు, సిపిఎం నాయకులు రొంగలి రాము, కూండ్రపు సోమ నాయుడు, రాంబిల్లి మండల సిపిఎం నాయకులు దేవుడు నాయుడు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు జి శంకర్రావు మాట్లాడుతూ రెండు ఎకరాలు వేశానని నీరు లేక ఎండిపోయిన ఎండిపోయిందని, ఎకరాకు రూ.30000 పైగా పెట్టుబడి పెట్టానని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కర్రి అప్పారావు మాట్లాడుతూ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు ప్రాంతంగా ప్రకటించలేదని, అధికారులు మత్తు నిద్రలో ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు సహాయాన్ని అందించాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాను కరువు జిల్లా ప్రకటించి రైతులను ఆదుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నా వైసీపీ ప్రభుత్వం మాత్రం కరువు మండలాలను ప్రకటించడంలో అనకాపల్లి జిల్లాను పూర్తిగా విస్మరించిందని, వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతున్న రైతుల గోడు ప్రభుత్వానికి పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు రైతుల పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. జిల్లాలో 24 మండలాలకు గాను 18 మండలాల్లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉంటే ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకే వి ఏ నారాయణరావు, పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు పాల్గొన్నారు.

ఎండిన వరి పంటలు పరిశీలన

సబ్బవరం : మండలంలో వర్షాభావంతో ఎండిన వరి పంట పరిస్థితిని అనకాపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రామారావు గురువారం పరిశీలించారు. ఈ మేరకు నారపాడు, నల్ల రేగులపాలెం గ్రామాల్లో వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలపై ప్రభావం ఉంటుందన్నారు. ముఖ్యంగా వరి పంట సాధారణ విస్తీర్ణం 3300 ఎకరాలలకు గాను 3200 వరకు ఎకరాల వరకు సబ్బవరం మండలంలో రైతాంగం నాట్లు వేయడం జరిగిందన్నారు. నాట్లు వేసిన తర్వాత ఆగస్టు నెల నుంచి ఇప్పటివరకు చూసినట్లయితే ఈ మూడు నెలల్లో సాధారణ వర్షపాతం 624 ఎంఎం గాను దాదాపు సగం వర్షపాతం పడటంతో 362.2 ఎంఎం లోటు వర్షపాతం కురవటం వలన ప్రస్తుతం వరి పంటపై తీవ్ర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాలు లేకపోవడంతో చీడ పీడలు వరి పంటపై విస్తారంగా వ్యాప్తి చెందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం బాలరాజు, నారపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు బుద్ద హరీష్ అప్పారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గోదామును సందర్శించిన పలు రాష్ట్రాల ప్రతినిధులు

నాగులాపల్లి పిఏసిఎస్ పనితీరు భేష్

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : సదుపాయాల కల్పనలో నాగులాపల్లి సహకార సంఘం పనితీరు ప్రశంసనీయమని లక్నో బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపల్ ఉపేంద్ర పేర్కొన్నారు. మండలంలోని తోటాడ గ్రామంలో నాబార్డ్ నిధులతో రూ. 35 లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదామును మిజోరాం, హర్యానా, ఉత్తర ప్రదేశ్, హిమాచల ప్రదేశ్ రాష్ట్రాల సహకార బ్యాంకుల చైర్మన్, పాలకవర్గ సభ్యులతో కలిసి గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ దినుసులను నిల్వ చేయుటకు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు గోదాము నిర్మాణం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర సహకార బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పిడిసి రాజు, విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ పెంటకోట స్వామి నాయుడు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రర్ డివిఎస్ రామారావు, సంఘ అధ్యక్షులు మళ్ల ఉమామహేశ్వరరావు, కార్యనిర్వహణ అధికారి మల్ల స్వామి చంద్ర నాయుడు, ఎంపీటీసీ కాంగ్రెగుల వెంకటలక్ష్మి, తోటాడ గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, పోలమర శెట్టి కుమారస్వామి పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో జనసేన వినూత్న నిరసన

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు సేవల కొరతపై, ఆసుపత్రి అభివృద్ధి కోసం నిధుల విడుదల పై స్థానిక శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, ఎంపీ డాక్టర్ సత్యవతి ఎప్పటికప్పుడు మాయమాటలు చెప్తూ అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలని మాయ చేస్తున్నారని విమర్శించారు. నాలుగేళ్లగా వైద్య పరీక్షల యంత్రాలు వస్తున్నాయి, మందులు వస్తున్నాయి, సిబ్బంది కొరత తీరుతుంది, అంబులెన్సులు వస్తున్నాయి, డాక్టర్స్ వస్తున్నారని అంటూ తప్ప కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. చిన్న పాటి వైద్యం కోసం కూడా విశాఖపట్నం కేజీహెచ్కు పంపిస్తున్న ఇక్కడ జిల్లా ఆసుపత్రి ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరాందాస్ గోవింద్, తాడి రామకృష్ణ, దూలం గోపి, మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్, గంగుపాం జగదీష్, బర్నికాన రాము, విరామహేశ సీత, వంశీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎపిసిపిఎస్ఇఎ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోటూరు

ప్రజాశక్తి- అచ్యుతాపురం : ఏపీసిపిఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోటూరు త్రినాథస్వామిను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దశాబ్ద కాలం పాటు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో చాలా కీలకంగా ఉంటూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన త్రినాథ స్వామిని నేడు ఏపీసీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల అచ్యుతాపురం మండలానికి చెందిన ఏపిటిఎఫ్ అధ్యక్షులు పట్నాల నాగేశ్వరరావు ఇతర సభ్యులు అభినందనలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రొంగల అప్పలరాజు, పూర్వ అధ్యక్షులు కోరుకొండ సతీష్ ప్రస్తుత జిల్లా అధ్యక్షులు గాడి సూర్య ప్రకాశ్కు త్రినాథ స్వామి స్వామి తన ఉద్యమ అభివందలు తెలిపారు.

వాడీవేడిగా మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి- సబ్బవరం : మండల సర్వ సభ్య సమావేశం గురువారం వాడి వేడిగా జరిగింది. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి బోకం సూర్యకుమారి రామునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముందుగా జెడ్పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావుకు సభలో సభ్యులు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. అనంతరం వివిధ శాఖల అధికారులను ఆయా శాఖ అభివృద్ధి పై వివరించారు. అయితే పలువురు సభ్యులు రెవిన్యూ భూ సర్వే పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెదగొల్లలపాలెం సర్పంచ్ మోపాడ అప్పారావు జగనన్న సురక్ష కార్యక్రమానికి తమకు సమాచారం లేదని ధ్వజమెత్తారు. అసకపల్లి ఎంపిటిసి గ్రామంలో సచివాలయంలోని సమస్యలను ఎంపిపి, అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి రమేష్ నాయుడు, తహసీల్దార్ బి సత్యనారాయణ, వైస్ ఎంపిపి శరగడం యూస్సీలక్ష్మి రాణి, ఎఓ. షేక్ బాబురావు, ఈఓఆర్డి మహేష్, సర్పంచ్లు సబ్బవరపు నారాయణ మూర్తి, డి.ప్రసాదరావు, కర్రి నర్సింగరావు, ఎంపీటీసీలు బైలపూడి దేముడు బాబు, కర్రి అప్పారావు, గొర్లి చైతన్య, పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరిని విజయవంతం చేయండి

ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నేత రాము

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి పేరుతో సిపిఎం చేపట్టిన బస్సు యాత్రపై మండలంలోని చిన్నపూడి, కుమారపురం గ్రామాలలో గురువారం సిపిఎం నాయకులు ప్రచారం చేశారు. కార్మికులకు, ప్రజలకు కరపత్రాలు పంపించి, 5వ తేదీన అచ్యుతాపురం వస్తున్న బస్సు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్.రాము మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సోము నాయుడు, రాజాన సత్తిబాబు, అమ్మాజీ, రవణమ్మ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : ఈ నెల 15న సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో విజయవాడ ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఐద్వా అధ్యక్షులు బి.ప్రభావతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక ఎన్టీఆర్ జంక్షన్లో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం నిలదీసేందుకు ప్రజా రక్షణ భేరి యాత్ర చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పాడ సత్యవతి, మొల్లేటి గౌరీశ్వరరావు, వడిశల శ్రీను, బంగారయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాత్ శిక్షణ

అనకాపల్లి : ఈ నెల 15న ప్రజారక్షణ భేరి పేరుతో విజయవాడలో నిర్వహించే భారీ బహిరంగ సభను సందర్భంగా రెడ్ షర్ట్ వాలంటీర్లకు కవాత్ శిక్షణను గురువారం అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వేల మంది రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో జిల్లా నుండి 200 మంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు కె.సోమునాయుడు, ఇ.నరసింహమూర్తి, సిహెచ్.శివాజీ, ఎస్.నాగరమణ, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

కవాతు శిక్షణను ప్రారంభిస్తున్న కోటేశ్వరరావు

ఆదరణ చూసి ఓర్వలేకే కక్ష సాధింపు చర్యలు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు పివిజి.కుమార్, చిత్రంలో పైలా

ప్రజాశక్తి-దేవరాపల్లి

తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్ఛార్జి పివిజి కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు ఆరోపించారు. మండలంలోని తెనుగుపూడి గ్రామంలో బుధవారం రాత్రి బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనపై విసిగి చెందిన ప్రజలు రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టడం ఖాయమన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చరకన సూర్యనారాయణ, చల్లా నానాజీ, బి. రాము, చామంతుల వెంకన్న దొర, బండారు రామారావు, కర్రి సింహాద్రప్పడు, పెంటకోట అప్పలనాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

గొలుగొండ:తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి అన్నారు. గురువారం సాయంత్రం గొలుగొండ మండలం చీడిగుమ్మల పంచాయతీ పోలవరం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవింద, సీనియర్ నాయకులు భీమిరెడ్డి సత్తిబాబు, కృష్ణ, బూత్ కన్వీనర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఆరిలోవ : స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 12వ వార్డులో టిడిపి ఇన్ఛార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 33, 56 బూత్ల పరిధిలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ చేపట్టారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, బిఎల్ఎలు బ్రహ్మం, గోవిందు, దువ్వి తాతారావు, నమ్మి గణేష్ పాల్గొన్నారు.

9న అనకాపల్లి సభకు తరలిరావాలి

ప్రజాశక్తి -కశింకోట : ఈనెల 9 అనకాపల్లిలో జరుగు వైయస్సార్ పార్టీ జయభేరి సభ విజయవంతం చేయాలని ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని తాళ్ళపాలెం కళ్యాణమండపం మండల వైయస్సార్ పార్టీ కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 10 వేల మందికి పైగా ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్ పి టి సి దంతులూరి శ్రీధర్రాజు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, నమ్మి మీణా గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరిక సోమ నాయుడు ఇందల ముసలి నాయుడు, చిన్ని వల్లభ నారాయణ రావు, చిన్ని రాజీవ్ పాల్గొన్నారు.

ఘనంగా శివశంకర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- సబ్బవరం : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త తమ్మిరెడ్డి శివశంకర్ జన్మదిన వేడుకలు సబ్బవరం మండలంలో ముత్యం కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుండి శివశంకర్ లాంటి మంచి వ్యక్తిని ఒక నాయకుడిగా ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శివశంకర్ మాట్లాడుతూ తాను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిరుచులు నచ్చి పార్టీలోకి రావడం జరిగిందన్నారు. అనంతరం ఆయన అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేశారు. జనసేన సీనియర్ నాయకులు మామిడి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బి.సత్యనారాయణ, అనకాపల్లి ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు, సీనియర్ నాయకులు, నారపాడు సర్పంచ్ మామిడి శంకర రావు, మండల కన్వీనర్ కర్రి కనకరాజు, సబ్బవరపు రవి తదితరులు పాల్గొన్నారు.

మరిడిమాంబను దర్శించుకున్న రత్నాకర్

ప్రజాశక్తి -అనకాపల్లి : మండలంలోని పిసినికాడ గ్రామ ప్రజల గ్రామ దేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా గురువారం అనకాపల్లి వైయస్సార్ సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రత్నాకర్ ను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాసిరకం మద్యంతో ప్రాణాలు తీస్తారా ?

ప్రజాశక్తి-అనకాపల్లి : జగన్ రెడ్డి ప్రభుత్వం మద్యం నాసిరకాలను తయారుచేసి శ్రమజీవులు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వారి కుటుంబాలను అనాధలుగా మారుస్తున్నారని తెలుగు మహిళ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు విమర్శించారు. స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై మద్యం డిస్టలరీలకు లైసెన్సులు మంజూరులో అవినీతికి పాల్పడ్డారని సిఐడి అధికారులతో కేసులు పెట్టించి వేధించడానికి సిద్ధపడుతున్నారని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చిన ఆదాయం తోటే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని బ్యాంకులకు ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారని ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతరని మంజు అన్నారు. కార్యక్రమంలో కాయల ప్రసన్న లక్ష్మి బీశెట్టి హేమ కూరాకుల భారతి దేవి నారాయణమ్మ వరలక్ష్మి నీలవేణి పుష్ప మాలతి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల్లో అక్రమాలపై మంత్రి స్పందించాలి

మాట్లాడుతున్న సిపిఎం మండల కన్వీనర్ శ్రీరామ్

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి మండలం సత్యనారాయణ పురంలో డ్వాక్రా రుణాల కుంభకోణంలో 2 నుంచి 3 కోట్లు రూపాయలు అవినీతిలో 200 మంది వరకు మహిళలు బాధితులుగా ఉన్నారని, ఈ సమస్యపై రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించాలని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ మొత్తం కుంభకోణాన్ని ఉన్నతాధికారులందరూ విఓఎ మంగతాయారు ఒక్కరి పైనే మోపే బ్యాంక్ అధికారులు, వెలుగు అధికారులు తప్పుకోవాలని చూస్తున్నారన్నారు. ఇందులో బ్యాంక్ అధికారులతో పాటు వెలుగులో కింది నుంచి జిల్లా స్థాయి ఉన్నతాధికారుల వరకు పాత్ర ఉందని, వీరందరిపైన పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి ఈ మొత్తం వ్యవహారాన్ని మంగతాయారు మీదే తోసేసి మిగతా అందరిని రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దానికి అధికారపార్టీ నాయకులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తుందన్నారు. డ్వాక్రా మహిళలను గట్టిగా మాట్లాడితే అరెస్టు చేయించి జైల్లో పెట్టిస్తానని పిడి బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏ ధైర్యంతో పీడి లక్ష్మిపతి ఈవిధంగా బెదిరింపులు దిగారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అధికారులతో కుమ్మక్కవుతున్న డిఆర్డిఎ పిడి తప్పంతా మహిళలదే అన్నట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా మంత్రి అమర్నాథ్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించి మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిలో ఒక మండల స్థాయి సూపర్ ప్రజాప్రతినిధి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంగతాయారు ఇల్లును తనకు అప్పు ఉందని ఆ ఇల్లును రాయించుకోవడం, స్వాధీనం చేసుకోవడం చూస్తుంటే ఆమెను కాపాడడం కోసం అధికార పార్టీ నాయకులు హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు నిజంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే ఈ మొత్తం వ్యవహారాన్ని సమగ్రంగా దర్యాప్తు జరిపించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రుత్తల శంకరరావు, ఎ.బాలకృష్ణ, బి. ఉమా మహేశ్వర రావు, బి.నూక అప్పారావు పాల్గొన్నారు.

నక్కపల్లిలో నేటి నుంచి రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్

గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఆఫ్ అండర్ – 17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ నరేష్ తెలిపారు. నక్కపల్లి హైస్కూల్లో గురువారం పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంతో పాటు, హాకీ క్రీడా మైదానంలో టోర్నమెంటు నిర్వహించడానికి అంతా సిద్ధం చేసినట్లు తెలిపారు. టోర్నమెంట్ విజయవంతం చేసేందుకుగాను ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తో కూడిన 67 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అండర్ – 17 విభాగంలో బాల బాలికల జట్లు ఈ పోటీలలో పాల్గొంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో13 జిల్లాల నుండి 470 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని, ఇందుకోసం 39 మంది కోచ్ మేనేజర్లు ఉంటారని తెలిపారు. 3న ఉదయం ప్రారంభం కానున్న ఈ పోటీలకు ఎంపీ బి.సత్యవతి, జిల్లా కలెక్టర్ రవికుమార్ పట్టన్ శెట్టి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్.వెంకటలక్ష్మి హాజరు కానున్నారన్నారు. రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ టోర్నమెంట్ ఏర్పాట్లపై చర్చించారు . ఈ సమావేశంలో నోడల్ హెచ్ఎమ్. వేమగిరి సూర్యరాజు, కోడి శ్రీనివాసరావు, రాణిలలిత, నారాయణరావు పాల్గొన్నారు.

కుసర్లపూడిలో తాగునీటి ఎద్దడి

తాగునీరు రాని కుళాయి

తాగునీటి ట్యాంక్

ప్రజాశక్తి -రోలుగుంట:మండలంలో కుసర్లపూడి గ్రామంలో తాగునీరు సరఫరా కాక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. తాగునీటి ట్యాంకులోకి నీరు చేరుతుంది. కుళాయిలకు నీరు రాదని గ్రామస్తులు వాపోతున్నారు. కుసర్లపూడి గ్రామంలో 1400 మంది జనాభా ఉన్నారు. ఈ గ్రామానికి 2008 సంవత్సరంలో 40వేల లీటర్ల ట్యాంక్ ఏర్పాటు చేశారు. దీనికి వరహానది వద్ద ట్యాంక్ ఏర్పాటు చేసి గొట్టాల ద్వారా గ్రామంలో ఉన్న ట్యాంకుకు డంప్ చేయడానికి ఏర్పాటు చేశారు. గత నెల రోజులుగా ట్యాంక్‌కు నీరు ఎక్కిస్తున్నారు. నీరు పుష్కలంగా వస్తుంది. కానీ కుళాయిలకు రాలేదు. సాంకేతిక లోపంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలజీవన్ మిషన్ పథకంలో 45లక్షలు మంజూరయ్యాయి. దీంతో గ్రామంలో ప్రతీ ఇంటికి కుళాయిలు నిర్మించారు. నీరు మాత్రం రాలేదు. అధికారులు స్పందించి సాంకేతిక లోపాలన్ని సరిదిద్ది ప్రజలకు తాగునీరు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల జలజీవన్ మిషన్ పథకంలో 45లక్షల ఖర్చు పెట్టారు. కుళాయిలు వేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించారు. పైపులు, ట్యాంకు ఉత్సవ విగ్రహాల్లా దర్శనమిస్తున్నాయి.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: సమగ్ర అభివృద్ధి ప్రణాళికే లక్ష్యంగా మిషన్ 12పై గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సచివాలయ ఆరోగ్య సిబ్బందికి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. చిన్నారులు, బాలింతల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులంతా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు, సచివాలయ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య సిబ్బంది

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు

పురుషోత్తపురంలో అధికారుల సందర్శన

ప్రజాశక్తి - వేపగుంట : పురుషోత్తపురం పిహెచ్‌సిలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులతోపాటు ఇతర వ్యాధులకు స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం పాల్గొని వైద్యసేవలు అందించింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, ఎంఎంహెచ్ కృష్ణంరాజు, ఎస్ఎస్ మూర్తి ఎపిడి శ్రీరామ్, ఎఎన్ఎంలు,,ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీతమ్మధార : 46వ వార్డు సంజీవయ్య కాలనీ అతిథి కల్యాణ మండపంలోనూ, 53, 54వార్డులకు సంబంధించి శివనగర్ యుపిహెచ్‌సిలో ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, 53వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, జెసిఎస్ మండల కన్వీనర్ వసంత అప్పారావు, నాయకులు చిరంజీవి, కె.చిన్న, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.
ఫోటో2 మెడికల్ కిట్టిను అందిస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం చోడవరం పంచాయతీ అన్నవరంలో గురువారం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో ఎస్‌డి శ్యామ్ సుందర్, సర్పంచ్ బండి సూకాలమ్మ శ్రీను, ఈవో నారాయణరావు, వార్డు సభ్యులు ఒరుగంటి నెహ్రూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లిలో హెల్త్‌ఫైల్‌ను ఇస్తున్న ఎంపిపి

అనకాపల్లి : మండలంలోని అక్కిరెడ్డిపాలెం తారకరామా కాలనీలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి గొర్లి సూరిబాబు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ సాలాపు శాంతి, పిఎసిఎస్ డైరెక్టర్ నారపిన్ని ప్రసాద్, సచివాలయ కన్వీనర్ అమిటి ధనలక్ష్మి, అంజిలిన రాజశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

బయటినుంచి టిఫిన్ తెచ్చుకు తింటున్న పేషెంట్

సిహెచ్‌సిలో డైట్ అమలేదీ?

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గడిచిన కొంతకాలంగా ఇన్ పేషెంట్లకు డైట్ అందలేదన్న విషయం తెలిసి గురువారం ఉదయం ప్రజాశక్తి పాత్రికేయులు సిహెచ్‌సిని సందర్శించారు. అక్కడ ఉన్న ఇన్ పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు డైట్ అందలేదన్న విషయం వాస్తవమే కాగా సమగ్ర వివరాలు తెలుసుకునేందుకు సిహెచ్‌సి సిబ్బందిని సాయంత్రం వెళ్లి సిబ్బందిని వివరణ కోరేందుకు వెళ్లగా ప్రజాశక్తి పాత్రికేయుని రాకను గమనించిన సిబ్బంది గురువారం ఉదయం నుంచి డైట్ అమలు చేసినట్లు వెల్లడించారు. ఉదయం అందించాల్సిన ఇడ్లీకి బదులుగా బ్రెడ్ అందజేశారు. మధ్యాహ్నం యధావిధిగా భోజనం అందజేసినట్లు పేషెంట్లు తెలిపారు.
సిహెచ్ సిబ్బంది ఇచ్చిన వివరాల ప్రకారం నిత్యం ఓపి 240 నుండి 300 వరకు ఉంటుందని ఇన్ పేషెంట్ 20 నుంచి 40 వరకు ఉంటున్నట్లు తెలిపారు. రోగులకు డైట్ ఇవ్వలేదన్నది నిజమేనని ఇందుకు నిర్వాహకులకు బిల్లులు చెల్లింపు జాప్యం కారణమని తెలిపారు.

ఆలయాలకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పలు దేవాలయాల నిర్మాణానికి టిటిడి ఆధ్వర్యంలో 4కోట్లు నిధులు మంజూరైనట్లు జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాకు 148 దేవాలయాలు మంజూరు కాగా అందులో నర్సీపట్నం నియోజకవర్గంకు 85 మంజూరు కాగా గొలుగొండ మండలానికి 40 ఆలయాలు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే గొలుగొండ మండలంలో గతంలో మంజూరైన 23 దేవాలయాలు మంజూరై నిర్మాణ దశలో ఉన్నాయని, కొత్తగా 40 ఆలయాలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ ఆలయాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి యూత్ అధ్యక్షులు రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సిపిఐ నేత మృతి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలం ఏఎల్ పురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, సీపీఐ నాయకులు బొడ్డు వెంకటరమణ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. కమ్యూనిస్ట్ పార్టీలో ఉంటూ పేద ప్రజల తరుపున అనేక పోరాటాలు చేశారు.

నివాళి అర్పిస్తున్న నేతలు

ఆయన మృతితో ఏఎల్ పురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యార్థి, యువజన, ప్రజానాట్య మండలి రంగాల్లో వెంకటరమణ సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కొనియాడారు. ఆయన పార్థివదేహానికి నివాళ్లు అర్పించారు. అంతిమయాత్రలో నాయకులు పొట్టి సత్యనారాయణ, మాకిరెడ్డి రాముడు, డిహెచ్‌పిఎస్ గౌరవ అధ్యక్షులు క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు

- టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు బాబులనాయుడు

ప్రజాశక్తి-రోలుగుంట:రూపాయి అవినీతిని నిరూపించకుండా స్కిల్ డెవలప్‌మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని టిడిపి చోడవరం నియోజకవర్గ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సుర్ల బాబులనాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబుకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఏ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా కేవలం ఆరోపణలతో కాలం నెట్టుకొస్తున్నారన్నారు.

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

696వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి -నక్కపల్లి:కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్త పైపులైన్ వేసుకోవడానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు మత్స్యకారులు డిమాండ్ చేశారు .పైపులైన్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహాధర్నా 696 వ రోజుకు చేరింది.గురువారం ఆందోళన శిబిరం వద్ద మత్స్యకారులు పైప్ లైన్ కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు .ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ కొత్త పైపులైన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు .న్యాయస్థానం లో కేసు విచారణ లో ఉంటుండగా హెటిరో డ్రగ్స్ కంపెనీ యాజమాన్యం పైపులైను ఎలా వేస్తారని ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, మత్స్యకార నాయకులు, జి.స్వామి, బి.దార్ల, వి.శ్రీను, పోసయ్య, బి.నానాజీ, కె.భూలోక, కె.తాతీలు, ఎం.మహేష్, కె.కాశీరావు, ఆర్.నూకరాజు, సి.హెచ్.సోమేష్, బి.నూకరాజు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పెట్టిన చిత్రాలు

ముగిసిన 'ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంప్'

- రేపు ఐసిఐడి 25 ఇంటర్నేషనల్ కాంగ్రెస్‌లో ప్రదర్శన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశ్వ సముద్ర గ్రూప్ ప్రసిద్ధ చెందిన సంస్థ అయిన సెహర్‌తో కలిసి నిర్వహించిన "ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంప్" గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ, సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను సూచించే విధంగా చిత్రకారులు కళా ఖండాలను చిత్రించారు. ఈ చిత్రాలను రాడిసన్ బ్లూ హోటల్‌లో జరుగుతున్న 25వ ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ మీటింగ్‌లో శుక్రవారం ప్రదర్శించనున్నారు. ఈ క్యాంపులో విశాఖకు చెందిన కళాకారులు వి.రమేష్, ఉమ వేగేసిన, ఎ.రాజారమేష్, మృదుల కునాధరాజు, జ్యోత్స్న మండపాక, భారతదేశంలోని 20 మంది కళాకారులు పాల్గొని విశాఖ తీరంలో "నీరు" నేపథ్యంలో పలు చిత్రాలను చిత్రించారు.

గ్రీష్మకు ముఖ్యమంత్రి అభినందన

ప్రజాశక్తి-విశాఖపట్టణం : స్కేటింగ్ క్రీడాకారిణి, ఆసియన్ క్రీడల విజేత గ్రీష్మ దొంతరను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఆమె ఆట తీరును, సాధించిన విజయాలను, ప్రతిభను ప్రశంసించారు. గురువారం విశాఖపట్టణం వచ్చిన ముఖ్యమంత్రిని నగరానికి చెందిన గ్రీష్మ దొంతర తన తండ్రితో పాటు మధురవాడ ఐటి హిల్ హెలిప్యాడ్ వద్ద కలిశారు. స్కేటింగ్ విభాగంలో సాధించిన విజయాల గురించి వివరించారు. ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో 105 మెడల్స్ సాధించానని, ఇటీవల చైనాలో జరిగిన 19వ ఆసియన్ క్రీడల్లో భాగస్వామ్యం అయ్యానని మూడు పతకాలు సాధించి 16వ స్థానంలో నిలిచానని ఆమె వివరిస్తూ సాధించిన మెడల్సను ముఖ్యమంత్రికి చూపించి మురిసిపోయింది. గ్రీష్మ విజయాల గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి శెభాష్ తల్లీ అంటూ చిరునవ్వుతో తలపై నెమరుతూ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

వచ్చే ఎన్నికల్లో వైసిపిదే గెలుపు

సామాజిక సాధికార బస్ యాత్రలో మంత్రులు

ప్రజాశక్తి- మాడుగుల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రాబోతుందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్ అన్నారు. గురువారం మాడుగుల మండల కేంద్రం ఘాట్రోడ్ జంక్షన్ వద్ద నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా అనకాపల్లి ఎంపీ సత్యవతి, మాడుగుల శాసనసభ్యులు, మంత్రి బూడి ముత్యాల నాయుడు బస్సు ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా మంత్రుల బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాద్, రాజన్న దొర, గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పెట్టిన పథకాలు చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. ఇవే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరలా గెలిపిస్తుందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలు మాట్లాడుతూ మాడుగులకు తాను చేసిన అభివృద్ధి తిరిగి గెలిపిస్తుందని నియోజకవర్గ స్థాయిలో వేలాది మంది ప్రజలు రావడం ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బూడి

'మద్యంపై జగన్ రూ.లక్ష కోట్లు దోచేశారు'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సిఎం జగన్ మద్యంపై రూ.లక్షల కోట్లు దోచుకున్నారని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత ఆరోపించారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సిఎం జగన్ మద్య పాన నిషేధం తర్వాత ఓటు అడుగుతానన్న విషయాన్ని గుర్తుచేశారు. కేవలం మద్యం వల్ల వచ్చే ఆదాయం రూ.లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలస్‌కు వెళ్తోందని ఆరోపించారు. నాన్న బుడ్డి డబ్బులు నుంచి అమ్మ ఒడి, ఆసరా ఇస్తానంటున్నారన్నారు. చంద్రబాబు మద్యం ఆదాయం మీద ఆధార పడలేదన్నారు. ఆదాన్ డిస్టిలరీ స్వయంగా విజయసాయిరెడ్డి అల్లుడు శరత్‌చంద్రరెడ్డి కంపెనీ అని తెలిపారు. ఇప్పటికే మద్యం కుంభకోణ విషయంలో కేసు ఎదురుకుంటున్నారని గుర్తు చేశారు. బిసి సంక్షేమం కోసం కృషి చేసిన చంద్రబాబు, అప్పటి బిసి సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మీద కేసులు పెట్టారన్నారు. సమావేశంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి అనసూరి మధుసూదన్ పాల్గొన్నారు.

రాష్ట్ర పరిధిలోనే పోలవరం పునరావాసం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పోలవరం పునరావాస అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక వేస్తే కేంద్రం పర్యవేక్షణ చేస్తుందని కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర సింఘ్ షేకావత్ చెప్పారు. విశాఖ పర్యటనలో ఉన్న ఆయన గురువారం నగరంలోని బిజెపి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ అంచనా వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచిందని, సవరించిన అంచనాలను గత నెల 19న కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పంపిందని తెలిపారు. సవరించిన అంచనాలపై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పోలవరానికి కావాల్సిన నిధులు ఉన్నాయని తెలిపారు. అనంతరం గజేంద్ర షేకావత్‌ను రాజస్థాన్ మండలి సమితి సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ రంగంలో కార్పొరేటీకరణ ఆపాలి

సిఐటియు అఖిలభారత అధ్యక్షులు హేమలత

సదస్సులో మాట్లాడుతున్న కె.హేమలత

ప్రజాశక్తి-విశాఖపట్నం : రక్షణ రంగంలో కార్పొరేటీకరణ ఆపాలని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత డిమాండ్ చేశారు. 'కేంద్ర ప్రభుత్వ విధానాలు-కార్మిక వర్గంపై దాడులు' అన్న అంశంపై డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన కంచరపాలెంలోని బిఎన్ఆర్ భవనంలో గురువారం సదస్సు నిర్వహించారు. ఎన్‌సిఇ యూనియన్ గౌరవాధ్యక్షులు రెడ్డి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ హేమలత మాట్లాడుతూ, ప్రభుత్వ రక్షణ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎనిమిదో వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, మూడు డిఎలను వెంటనే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్న డిమాండ్స్‌తో ఆందోళన చేస్తుంటే వాటిని పరిష్కరించకపోగా, నల్ల చట్టాలు తెచ్చి కార్మిక నిర్బంధ చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని విమర్శించారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలపై అన్ని యూనియన్లు, ఫెడరేషన్లు ఈ నెల 3వ తేదీన ఢిల్లీ యాత్ర చేపట్టాయని తెలిపారు. దానికి అందరూ సంఘీభావం తెలిపి పోరాటాలను ముందు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఇ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.అరుణ్‌కుమార్, ఎంఇఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దీనమ్మ, ఎన్‌బిసి యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో నిలిచిన లారీ

- రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి -అనంతగిరి:అనంతగిరి ఘాట్ రోడ్డులో లారీ నిలిచి పోవడంతో రాకపోకలకు ప్రయాణికులు అవస్థలు పడ్డారు.గురువారం అరకు ప్రాంతం నుండి నీలగిరి కలప లోడుతో వెళ్తున్న లారీ మూడోవా నెంబర్ మలుపు వద్ద అడ్డంగా నిలిచి పోవడంతో ఆర్టీసి బస్సులతో పాటు ఇతర వాహనాలు తప్పించుకుని వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. గంటల తరబడి రాకపోకలకు అంతరాయం నెలకొంది.

నెరెడ్కో ప్రాపర్టీ షోను విజయవంతం చేయాలి

- వచ్చేనెల 1,2,3 తేదీల్లో నిర్వహణ -బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎంపీ ఎంవివి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఎంవివి, తదితరులు

ప్రజాశక్తి -మధురవాడ : నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఉత్తరాంధ్ర, విశాఖపట్నం శాఖల ఆధ్వర్యంలో వచ్చేనెల 1,2,3 తేదీల్లో విశాఖపట్నం మధురవాడ వైజాగ్ కన్వెన్షన్‌లో ప్రాపర్టీ షోను విజయవంతం చేయాలని నెరెడ్కో జాతీయ అధ్యక్షులు హరిబాబు కోరారు. గురువారం స్థానిక వి కన్వెన్షన్‌లో నిర్వహించిన సమావేశంలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశాఖ ఎంపీ ఎంవివి. సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే నెరెడ్కో లక్ష్యమన్నారు. మహానగరంగా రూపుదిద్దుకుంటున్న విశాఖపట్నం అన్ని రకాలుగా కొత్త తరహా నివాసానికి సిద్ధంగా ఉన్నారు. దీనిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. నెరెడ్కో ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు గద్దె చక్రధర్ మాట్లాడుతూ,.25 వసంతాలు పూర్తి చేసుకుని, రజతోత్సవం జరుపుకుంటున్న నెరెడ్కో మౌలిక సదుపాయాల రూపకల్పనకు అండగా ఉంటుందన్నారు. వచ్చేనెలలో జరగబోయే ప్రాపర్టీషో విభిన్న రకాల ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, హాలీడే హోమ్‌ల వివరాలను కొనుగోలుదారులకు అందించనున్నారు. ప్రాపర్టీ షో కన్వీనర్ విద్యాసాగర్, రమేష్‌బాబు, మండవ సతీష్ మాట్లాడుతూ,ప్రాపర్టీ ఎక్స్‌పోలో రియల్ ఎస్టేట్ కంపెనీలు, బిల్డర్స్‌తో పాటూ బ్యాంకర్స్, ఇంటీరియర్ డిజైనర్స్, గృహోపకరణాలు, బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్స్ వెరశి వన్‌స్టాప్ ప్రాపర్టీ అండ్ ఇంటీరియర్ ఎక్స్‌పోగా ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం , విజయనగరం మరియు ఉత్తరాంధ్ర నెరెడ్కో శాఖల ప్రతినిధులు వెంకన్న చౌదరి, దండమూడి పాపారావు, సుబ్బారావు,వరదా సునీల్ నాగకుమార్,బైరెడ్డి రమేష్ పాల్గొన్నారు.